మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


- మేం ఎవరికీ మినహాయింపు ఇవ్వలేదు: సుప్రీం
- లైంగిక వేధింపుల కేసులో రేవణ్ణకు బెయిలు
- నాందేడ్ ఫైనాన్స్ సంస్థల్లో 170 కోట్లు సీజ్
- ఫుట్‌బాల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సునీల్ ఛెత్రి
- కేజ్రీవాల్ సహాయకుడికి ఎన్‌సీడబ్ల్యూ సమన్లు

..లోపలి పేజీల్లో

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


శుక్రవారం FRIDAY 17.5.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 323 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

శుక్రవారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: నవమి ఉదయం 8-43 వరకు, తదుపరి దశమి. నక్షత్రం: పూర్వఫల్గుణి రాత్రి 9-18 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-26 నుంచి మర్నాడు ఉదయం 7-14 వరకు. రాహుకాలం: ఉదయం 10-35 నుంచి పగలు 12-12 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-19 నుంచి ఉదయం 9-11 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-30 వరకు. అమృతకాలం: పగలు 2-04 నుంచి పగలు 3-53 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- తల్లికి తోడుగా ఓ పిలగాడి తండ్లాట



రాష్ట్రంలో వరికోతలు ఎప్పుడో అయిపోయినయ్.. కానీ రైతు పండించిన ధాన్యం ఇప్పటికీ కాంటాకు నోచుకోలేదు.. కొన్నిచోట్ల నెలరోజులు, కొన్ని చోట్ల పదిహేను రోజులు, మరికొన్ని చోట్ల వారంరోజులు.. రైతు ప్రాధేయ పడుతూనే ఉన్నాడు.. కానీ ప్రభుత్వం పట్టించుకోలేదు.. అధికారులు కని కరించడం లేదు. ధాన్యమంతా కొంటాం.. కొంటున్నాం, కొనేశాం అని మంత్రులు అంటున్నారేగానీ, ఇంకా లక్షల క్వింటాళ్ల ధాన్యం రైతుల వద్దే ఉండిపోయింది. మా ధాన్యం కొనండి మొర్రో అంటూ అన్నదాతలు రోజూ రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు. ముందు తడిసిన ధాన్యం అంటారు, ఎండిన ప్పుడు కొనేవారు రారు. రెండురోజులకోసారి ఉరుముతున్న మొగులు, కురుస్తున్న ఆకాశం. వడ్లు ఎండినట్టే ఎండి మళ్లీ తడుస్తున్నాయి. మొలకలొ స్తున్నాయి. ఆరబోయడం, కుప్ప నూర్వడం మధ్య రైతుబతుకు లోలకంలా తిరుగుతున్నది. నీళ్లల్లో వడ్లు కొట్టుకుపోతుంటే రైతు కండ్లలో కన్నీళ్లు సుడు లుతిరుగుతున్నాయి. గురువారం మరోసారి భారీవర్షం రాష్ట్రాన్ని తడిపి ముద్దచేసింది. ఎక్కడి వడ్లు అక్కడే మళ్లీ నానిపోయాయి. సిద్దిపేట జిల్లా గజ్వేల్ రింగ్‌రోడ్డుపై ఆరబోసిన వడ్లు వానకు తడిస్తే తల్లికి తోడుగా ధాన్యాని కుప్పనూరుస్తున్న పిలగాడు.

## మరోసారి రాష్ట్రాన్ని ముంచెత్తిన వాన

# వడ్లు కొనేది ఎప్పుడు?

### రైతు కోసం బీఆర్‌ఎస్ రణం



అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి కరీంనగర్‌లో ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్ › 2

రాష్ట్రవ్యాప్తంగా బీభత్సం సృష్టించిన వాన

గ్రేటర్ హైదరాబాద్ అతలాకుతలం

ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు

**భారీ వర్షానికి కొట్టుకుపోయిన వడ్లు.. కాపాడుకోవడానికి రైతుల తండ్లాట**

**రాత్రంతా కల్లాల వద్దే పడిగాపులు.. ఈదురుగాలులకు విరిగిపడిన చెట్లు**

**విద్యుత్తు సరఫరాకు అంతరాయం.. పిడుగుపాటుకు ముగ్గురి మృతి**

## రైతన్నకు అండగా బీఆర్‌ఎస్

**కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, ఆందోళనలు, నిరసనలు**

**అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ చెల్లించాలని ర్యాలీలు, రాస్తారోకో**

నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు లేక పడిగాపులు పడుతున్న రైతులపై వరుణుడు కూడా కరుణ చూపలేదు. గురువారం ఒక్కసారిగా దంచికొట్టిన వానతో ధాన్యం కుప్పలన్నీ కొట్టుకుపోయాయి. కల్లాల్లో కండ్ల ముందే కొట్టుకుపోతున్న వడ్లను చూసి రైతుల కన్నీళ్లు వరదలై పారాయి. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి నుంచి కురిసిన వర్షానికి ధాన్యం కుప్పలు తడిశాయి. రైతులు రాత్రంతా నిద్రాహారాలు మాని, కాలువలు తీసి నీటిని తొలగించారు. గురువారం అధికారుల తీరును నిరసిస్తూ కల్లాల వద్దే రైతులు ఆందోళన › 10వ పేజీలో

## రైతన్నపై లంచం పడగ › 9

ఒక్కరోజే ఏసీబీకి పట్టుబడ్డ ముగ్గురు అధికారులు


- మెదక్ జిల్లా నర్సాపూర్‌లో వ్యవసాయాధికారి
- భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలో డిస్కమ్ ఏఈ
- నల్లగొండ జిల్లా చింతపల్లిలో ట్రాన్స్‌కో ఉద్యోగి

## మరో రైతు ఆత్మహత్య › 8

### టీఎస్ స్థానంలో టీజీ

**తెలంగాణ వాహనాల రాష్ట్ర కోడ్ మార్పు**

**గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్రం** › 8




### ధర తగ్గనున్న షుగర్ మందులు

**గుండెజబ్బుల టాబ్లెట్స్ కూడా..**

**41 మందుల ధరలు తగ్గింపు**

**ఎన్నికల వేళ కేంద్రం నిర్ణయం** › 7



# రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుదాం

వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువ, స్టాంప్‌డ్యూటీ సవరణపై అధ్యయనం



**జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలి**

**మద్యం అక్రమ రవాణా నివారణకు చర్యలు**

**ఆదాయం పెంచేందుకు పనిచేయాలి**

**రాష్ట్ర బడ్జెట్ టార్గెట్‌లు కలిసి సాధించాలి**

**సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో వ్యవ సాయ, వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ చార్జీలను సవరించా లని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్యపన్నులు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి గురు వారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూముల విలువ, స్టాంపు డ్యూటీ సవరణపై చర్చించారు. హైదరా బాద్‌తోపాటు రాష్ట్రంలో అన్నిచోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగినప్పటికీ, అదే స్థాయిలో రెవెన్యూ రాబడుల్లో రిజిస్ట్రే షన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని గుర్తించారు. చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ, విక్ర యాల రేట్లకు పొంతన లేకపోవడం ఇందుకు ప్రధాన కారణమని పేర్కొన్నారు. 2021లో అప్పటి › 3వ పేజీలో




# ఈడీ పవర్స్‌కు సుప్రీం కత్తెర!

**మనీ లాండరింగ్ కేసును ప్రత్యేక కోర్టు విచారణకు స్వీకరిస్తే ఈడీ అరెస్టు చెయ్యొద్దు**

**నిందితుడిని కస్టడీలోకి తీసుకోవాలంటే ప్రత్యేక కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే**

**పీఎంఎల్‌ఏ కేసుల్లో సంచలన తీర్పు**

**ఈడీ దూకుడుకు సుప్రీంకోర్టు బ్రేకులు**

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్ట రేట్ (ఈడీ) విశిష్ట అధికారాలకు దేశ అత్యు న్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోత విధిం చింది. మనీలాండరింగ్ కేసుల్లో అరెస్టులకు సంబంధించి ఈడీ దూకుడుకు బ్రేకులు వేసింది. మనీలాండరింగ్ ఫిర్యాదులకు సం బంధించిన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు విచార ణకు స్వీకరించిన తర్వాత ఆ కేసులో నిందితు డిని ఈడీ అధికారులు ఎట్టిపరిస్థితుల్లో అరెస్టు చేయకూడదని స్పష్టం › 7వ పేజీలో

### కొవాగ్జిన్‌తోనూ సైడ్ ఎఫెక్ట్స్

**30% మందికి అనారోగ్య సమస్యలు.. ఎక్కువమందిలో శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు**

**0.3 శాతం మందికి స్ట్రోక్ ముప్పు.. బీహెచ్‌యూ అధ్యయనంలో వెల్లడి**

**కొవిషీల్డ్‌తో రక్తం గడ్డకట్టే ముప్పు.. అస్ట్రేలియా పరిశోధకులు** › 7